

10

## సింగరేణి సీఎండీగా బాధ్యతలు చేపట్టిన బుద్ధ ప్రకాష్

సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీగా నియమితులైన డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరా బాద్ సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. సింగరేణి భవన్ కు విచ్చేసిన ఆయనకు సంస్థ జనరల్ మేనేజర్(కోఆర్డినేషన్ మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్ స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ కార్యాలయంలో అధికారిక బాధ్యతలను చేపట్టారు.

W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-2-2026

# గెలుపెవరిది..!

## ఫలితాలపై టెన్షన్ టెన్షన్

అభ్యర్థులలో ఉత్కంఠ | నేడు ఓట్ల లెక్కింపు | భారీ పోలీస్ బందోబస్తు




02

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఇక ఓట్ల లెక్కింపు విజేతలు తేలే వంతు వచ్చేసింది. ఎన్నికల్లో గెలిచేది ఎవరో..? ఓడేది ఎవరు? మరి కొన్ని గంటల్లో తేలనున్నది. దీంతో ఫలితాలపై టెన్షన్.. టెన్షన్ ఏర్పడింది. అభ్యర్థులలో మాత్రం ఉత్కంఠ నెలకొంది. కొత్తగూడెం కార్పొరేషన్‌తో పాటుగా ఇల్లందు అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ, బీఆర్ఎస్, బిజెపి ప్రధాన పార్టీల నుండి అభ్యర్థులు నిలబడడంతో పాటుగా మరి కొన్ని పార్టీల నుండి కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా మరికొందరు పోటీ చేశారు. వీరి భవితవ్యం తేల్చేందుకు ఓట్ల లెక్కింపుకు వేదిక సర్వసిద్ధమైంది.

భద్రాద్రి బ్యూరో, మహా



06

ఎమ్మెల్యే పాయం చొరవతో

## విద్యుత్ సమస్యకు పరిష్కారం

పినపాక మండలం జానంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగుంపు గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తరచూ విద్యుత్ అంతరాయాలు, లో-వోల్టేజ్ సమస్యలతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు.



03

విద్యావ్యవస్థ లోపేతానికి

## ఉద్దీపకం

గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబ డుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువు తున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ - 2 లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.



08

## గిఫ్టుల పంపిణీ వివాదం... రోడ్డెక్కిన మహిళలు

- ఎన్నికల ముందు కుక్కర్లు, డబ్బులు పంపిణీ చేశారన్న ఆరోపణ
- ఓటు వేయలేదంటూ గిఫ్ట్‌లు వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి
- నడిరోడ్డుపై కుక్కర్లు పడవేసి మహిళల నిరసన

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు చెబుతున్న వేళ, పదో వార్డులో మా త్రం అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఇచ్చిన గిఫ్ట్‌లను తిరిగి ఇవ్వాలంటూ కొందరు వ్యక్తులు ఒత్తిడి చేయడంతో కాలనీవాసులు ఆందోళనకు దిగారు.



07

## కౌన్ డౌన్‌కు రెడీ

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ | నేడు ఓట్ల లెక్కింపు | శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిష్పక్షికంగా ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

భద్రాద్రి బ్యూరో, మహా

FOLLOW: @ANNTELUGU
13-2-2026
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## సింగరేణి సీఎండీగా బాధ్యతలు చేపట్టిన బుద్ధ ప్రకాష్

**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీగా నియమితులైన డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. సింగరేణి భవన్ కు విచ్చేసిన ఆయనకు సంస్థ జనరల్ మేనేజర్(కోఆర్డినేషన్ మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్ స్వాగతం పలికారు. అనంతరం ఛైర్మన్ కార్యాలయంలో అధికారిక బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కె.వెంకటేశ్వర్లు డైరెక్టర్(పర్సనల్ ఫైనాన్స్)గౌతం పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)బి.వెంకన్న ఛైర్మన్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు సింగరేణి సంస్థ పైన సంక్షిప్తంగా వివరించారు. డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ 2002 బ్యాచ్ కి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ఇప్పటివరకు ఆయన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శిగా పని చేశారు. గతంలో రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించారు. అంతకుముందు సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో కూడా వివిధ హోదాల్లో పని చేశారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గానూ, భద్రాచలం ఐటిడిఏ పీఓగా కూడా బాధ్యతలు నిర్వహించారు. సీనియర్ అధికారిగా పేరున్న డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ సింగరేణి సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

# గెలుపెవరిది..!

**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఇక ఓట్ల లెక్కింపు విజేతలు తేలే వంతు వచ్చేసింది. ఎన్నికల్లో గెలిచేది ఎవరో..? ఓడేది ఎవరు? మరి కొన్ని గంటల్లో తేలనున్నది. దీంతో ఫలితాలపై టెన్షన్.. టెన్షన్ ఏర్పడింది. అభ్యర్థులలో మాత్రం ఉత్కంఠ నెలకొంది. కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటుగా ఇల్లందు అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ, బీఆర్ఎస్, బిజెపి ప్రధాన పార్టీల నుండి అభ్యర్థులు నిలబడడంతో పాటుగా మరి కొన్ని పార్టీల నుండి కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా మరికొందరు పోటీ చేశారు. వీరి భవితవ్యం తేల్చేందుకు ఓట్ల లెక్కింపుకు వేదిక సర్వసిద్ధమైంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో భారీ పోరీ బందో బస్తును ఏర్పాటు చేయడంతో పాటు మూడంచగల భద్రతను కల్పించారు.

**గెలుపెవరిది..!**

కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో విజేతలు ఎవరనేది భద్రాద్రి జిల్లా కేంద్రంలో గురువారం జోరుగా చర్చ కొనసాగుతుంది. ఫలితాలపై టెన్షన్ టెన్షన్ ఏర్పడింది. దీంతో అభ్యర్థులలో ఉత్కంఠ నెలకు ఉంది. అంతేకాకుండా గెల్పోటములపై కొందరు బెట్టింగ్ పెట్టినట్లు కూడా ప్రచారం జరిగింది.



### కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తు..

పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత సైతం ఏర్పాటు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.



## సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే పాయంకు ఆహ్వానం

**మణుగూరు, మహా:** శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15, 2026న నిర్వహించనున్న వేడుకలకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును గురువారం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని సూచించారు. సమాజ ఐక్యత, సేవాభావం పెంపొందించడంలో సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నిర్వాహకుల వివరాల ప్రకారం, ఫిబ్రవరి 15వ తేదీ ఉదయం 11 గంటలకు శేషగిరి నగర్‌లోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ర్యాలీ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భోగ్ బండారో, సభా కార్యక్రమం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నిర్మల, నియోజకవర్గ అధ్యక్షులు ఇస్లావత్ కోటియా, మణుగూరు మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, మహిళా అధ్యక్షురాలు ఇస్లావత్ ద్వాలి, మహిళా ఉపాధ్యక్షురాలు గుగులోత్ కవిత తదితరులు పాల్గొన్నారు.
మణుగూరు సేవాలాల్ సేన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో అక్రమ ఫైనాన్స్ మాఫియా

మణుగూరు, మహా : ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు పరిసరాల్లో అక్రమ ఫైనాన్స్ మాఫియా రోజు రోజుకు విస్తరిస్తోందని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. బడా బాబుల ఫైనాన్స్, అధిక వడ్డీ వ్యాపారుల ఆర్థిక దాహానికి పేద, మధ్యతరగతి ప్రజలు బలైపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా కొందరు పెద్దలు ఫైనాన్స్ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని, ఒక్క మణుగూరు పట్టణంలోనే కోటి నుంచి అరకోటి రూపాయల వరకు అక్రమ చిట్టీలు నడుస్తున్నాయన్నారు. మరికొందరు నూటికి ఆరు రూపాయల నుంచి పది రూపాయల వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, సామాన్య ప్రజల ఆర్థిక అవసరాలను పెట్టుబడిగా మార్చుకుని ఫైనాన్స్ వ్యాపారులు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నారని, గ్రామాల నుంచి పట్టణాల దాకా అక్రమ వడ్డీ దందా కొనసాగుతోందన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన కొందరు రోజుల ఫైనాన్స్, వారం ఫైనాన్స్, వంద రోజుల ఫైనాన్స్ పేర్లతో వివిధ రకాల అధిక వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సాగుతున్న అక్రమ ఫైనాన్స్, వడ్డీ వ్యాపారాలను వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సరోజ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, డేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: బి రాజు

**మహా దుమ్ముగూడెం:** నాలుగు లేబర్ కోడ్స్, సిపిఎస్, విద్యుత్ సవరణ చట్టం లను రద్దు చేయాలి అని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి .రాజు డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉన్నటువంటి హక్కులను కాలరాస్తూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నటువంటి లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి కార్మికులందరికీ న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం ప్రధానోపాధ్యాయులు కే సోమశేఖర్ ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ. రామచంద్, జిల్లా కౌన్సిలర్ పి లక్ష్మయ్య, మండల అధ్యక్షులు కొర్సా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు





## ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం..
# రాగి వైరు చోరీ..!

**నేలకొండపల్లి, మహా:** మండల కేంద్రంలోని గువ్వలగూడెంలో దుండగులు బరితెగించారు. గ్రామ తాగునీటి సరఫరా మోటార్లకు విద్యుత్ అందించే ట్రాన్స్ఫార్మర్ను బుధవారం ధ్వంసం చేసి, 30 కిలోల రాగి వైరును ఎత్తుకెళ్లారు. 3.రోజుల క్రితమే పొలాల వద్ద ఇలాంటి చోరీ జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్థులు పోలీసులు నిఘా పెంచాలని కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో దుమ్ముగూడెం
# యువకుడు మృతి

**మహా దుమ్ముగూడెం:** హైదరాబాదు నగరంలో దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బిల్లకుర్తి పవన్ కల్యాణ్ (26) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం..దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బిల్లకుర్తి కన్నయ్య కు ఇరువురు సంతానం కూతురు పెళ్లి అవ్వగా కుమారుడు పవన్ హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగం చేస్తు కుటుంబానికి అండగా ఉంటున్నాడు ఎటువంటి ఇబ్బందులు చెడు అలవాటు లేని పవన్ తన రూమ్ లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కొడుకు ఉరి వేసుకుని మృతి చెందాడని విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు. చేతికి అందివచ్చిన కుమారుడు అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు పెట్టారు. పవన్ మృతితో దుమ్ముగూడెం గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి.



# విద్యావ్యవస్థ లోపేతానికి ఉద్దీపకం

**ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం.. నెల తర్వాత మళ్లీ వస్తా. ఐటిడిఏ పిఓ రాహుల్**






**మహా దుమ్ముగూడెం:** గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ - 2 లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం దుమ్ముగూడెం మండలంలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలోని చత్తీస్గడ్ రాష్ట్రంకు ఆనుకొని ఉన్న లింగాపురం, రాజ గుంపు జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం పై భద్రాచలం ఐటీడీఏ పీఓ బి.రాహుల్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.విద్యార్థులను బోర్డు వద్దకు పిలిచి కొన్ని పదాలురాయించి, వాటి అర్థాలను అడిగారు. అయితే, విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో ఉపాధ్యాయుల పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను హెచ్చరిస్తూ ఈ నెలాఖరులోగా విద్యార్థులందరికీ కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు, పదాలను స్పష్టంగా పలకడం, రాయడం అంశాల్లో పూర్తిస్థాయి పట్టు వచ్చేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా మార్పు రాకుంటే సంబంధిత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ.. ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించాలని, ఉపాధ్యాయులు ప్రతిరోజు వచ్చేలా చూడాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఈసారి ఈ గ్రామం సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలోని పెద్దలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని, సంబంధిత ఎస్సిఆర్పి క్రమం తప్పకుండా ఉద్దీపకంలోని ప్రతి అంశం ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది తనిఖీ చేయాలని, మారుమూల ప్రాంతాలలో ఉన్న జిపిఎస్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి విటల్ బాబు, ఉపాధ్యాయులు ముత్తమ్మ, చరణ్ కుమార్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం ఎలాంటి సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత చేయడం జరిగిందని జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలా ఉంటుందని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు చెప్పారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బి.ఎన్.ఎస్ఎస్ అమలులో ఉంటుందని అన్నారు.



# నాలుగు లేబర్ కోడ్‌లను నిలిపివేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా):** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే నిలిపివేయాలని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని 12 గంటల పని విధానం వద్దని కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని కొత్త బొగ్గు బావులను తక్షణమే ప్రారంభిం చాలని సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన ఒక్కరోజు సమ్మెలో భాగంగా గురువారం సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొని అనంతరం ప్రధాన కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, పీతాంబరం తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఈరోజు కోట్లాదిమంది కార్మికులు విధులను బహిష్కరించి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై జరుగుతున్న సమ్మెను చూసైనా తమ విధానాలను మార్చుకోవాలని లేబర్ కోడ్ లను నలిపేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలతో చర్చించాలని ప్రజాస్వామ్యతంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కార్మిక వర్గానికి వెన్నుముకగా ఉన్న హక్కులను తొలగించి విదేశీ పెట్టుబడుదారులకు బౌల జాతి సంస్థలకు అనుకూలంగా చట్టాలను మార్చడం వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ప్రశ్నించే హక్కును కోల్పోవాల్సి వస్తుందని వివరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పూనరాలోచించాలని తక్షణమే లేబర్ కోడులను నిలిపివేయాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడడానికి నిర్ణయాలు తీసుకోవాలని కొత్త బొగ్గు బావులను సింగరేణి యాజమాన్యమే చేపట్టేటట్లుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఐ పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని కనీస వేతనం 26,000 చెల్లించేటట్లుగా జీవోలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టఫర్, నరేష్, సుధీర్, సిఐటియు నాయకులు భూక్య రమేష్, సక్రం, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎన్.సంజీవ్, మల్లికార్జున్, గుడిల్లి యాకయ్య, నాయకులు ఎం.చంద్రశేఖర్, విజయ్ కృష్ణ, జి.రంజిత్, చుక్కయ్య, నరసింహ, రాము, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు కేవైసీ తప్పనిసరి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా :** ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు కె.వై.సి. అప్ టు డేట్ గా ఉంచుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి.రామి రెడ్డి సూచించారు.

అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.వై.సికి అవసరం అయిన డాక్యుమెంట్లు అవి బ్యాంక్ ఖాతా కు అనుసంధానం చేయడం వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు వివరించారు. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా అన్నిటిలో పేరు చిరునామా పుట్టిన తేదీ ఒకేలా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆధార్ కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు ఒక బ్యాంక్ లో కె.వై.సి అప్డేట్ చేయడం ద్వారా మిగిలిన అన్ని బ్యాంకులలో కె. వై.సి. అప్డేట్ చేసే వ్యవస్థ సికెవైసి అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ విధానంలో 14 అంకెల సికెవైసి నంబర్ జారీ చేస్తారని చెప్పారు. ఈ నంబర్ మిగిలిన అన్ని బ్యాంకులలో ఉన్న మీ ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా మీ కెవైసి అప్డేట్ అవుతుందన్నారు. తిరిగి అన్ని డాక్యుమెంట్లు సమర్పించే అవసరం లేదని పేర్కొన్నారు. 7799022129కి కస్టమర్ రిజిస్టర్డ్ మొబైల్ నుండి మిస్డ్ కాల్ చేయడం ద్వారా తన సికెవైసి నంబర్ సులభంగా తెలుసుకోవచ్చు అని తెలిపారు.కెవైసి పేరుతో ఫోన్ ద్వారా ఆన్లైన్ లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఇతరులు మీ ఖాతాని ఉపయోగించే అవకాశం ఇవ్వవద్దు అని, వారు చేసే మోసపూరిత లావాదేవీలకు మీరే బాధ్యులుగా ఉంటారని తెలియచేసారు. అలా చేస్తే మీరు మనీ మ్యూల్ గా పరిగణించబడి చట్టపరమైన చర్యలు




ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. మీ బ్యాంక్ ఖాతాకు సంబంధించిన వివరాలు, ఓ.టిపి, ఏటియం పిన్ నంబర్ నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ ఎవరికీ తెలియనివ్వద్దని లింకులు నొక్కొద్దు అని మోసగాళ్ళకు చిక్కొద్దు అంటూ ప్రజలకు అవగాహన కలిగించారు. ఒక వేళ, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి ఫోన్ చేసి కంప్లైట్ చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాలు అతి తక్కువ ప్రీమియంతో అందరికీ అవసరం అయిన అందుబాటులో ఉన్న పథకాలు అంటూ వాటి వివరాలు తెలియచేశారు. గ్రామ సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ గ్రామ ప్రజలు అవగాహనతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ నరేష్ బాబు, కార్యదర్శి నరేష్, సి.ఎఫ్ఎల్ దమ్మపేట కౌన్సిలర్ ప్రమీల, వివిధ శాఖల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టాటా సేవలు అద్భుతం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా :** టాటా సేవలు అద్భుతమని అందరు భీమా తీసుకోవాలని టాటా బ్రాంచ్ మేనేజర్ కమల రాణి అన్నారు. ఇన్సూరెన్స్ రంగంలోకి టాటా కంపెనీ అడుగుపెట్టి 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం విద్యానగర్ కాలనీ లోని టాటా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టాటా కంపెనీలో తాను పనిచేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. సేవకు ప్రతిరూపం టాటా వారసులం అన్నారు. గడప గడపకు భీమా మా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజ్ లో ఈనెల 18,19, 20 తేదీలలో జరగబోయే కాలేజ్ ఫెస్ట్ కూ ఆర్థిక సహాయం కింద కాలేజీ విద్యార్థులకు 3000 రూపాయల చెక్కులు ఆర్థిక సహాయం కింద అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వైసర్స్ చందు, జ్యోత్స్న, మనోజ్, భిక్కులాల్, సామ్రాజ్యం, గాయత్రీ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

**మహా దుమ్ముగూడెం:** కేంద్రం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెంలో గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయింది.సిపిఎం, సిపిఐ పార్టీలు సిఐటియు, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐవైఎఫ్ యువజన సంఘం, ఆధ్వర్యంలో దుమ్ముగూడెం బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. కార్మిక వర్గాన్ని బానిసలుగా చేసే నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే బిజెపి కేంద్ర ప్రభుత్వం పతనం తప్పదని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులను కార్మికులను ప్రభుత్వం ఇబ్బందులు గురిచేస్తుందని, ఉపాధి హామీ పథకాన్ని రద్దు మార్పు పై మండిపడ్డారు.

# పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలి

**నేలకొండపల్లి, మహా:** పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్. భువనేష్ కుమార్ సూచించారు. మండలం లోని మోటాపురం లో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరం ను నిర్వహించారు. ఈ శిభిరం ను సర్పంచ్ ఏలూరి రామారావు ప్రారంభించారు. పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. లేగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. పలు పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోపాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్ద కు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, మురళీ, గోపాలమిత్రలు వి.నరేష్, నాగరాజు, తాజ్పాషా, పాండురంగయ్య, రవి, రైతులు చావా జగన్, ఏలూరి మురళీ, బాగం' నరసింహారావు పాల్గొన్నారు



# ఏ ఒక్కరితోనే తెలంగాణ రాలేదు

## టీజేఎస్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్. యం.కోదండరామ్



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 మహా:** తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరితోనో రాలేదని...అమరువీరుల త్యాగాల వలన సాధించుకున్నామని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రో.యం.కోదండరామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం పాలేరు డివిజన్ స్థాయి సదస్సు జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది అమరులైయ్యారని ఆయన తెలిపారు. ఏ ఒక్కరి వలన తెలంగాణ వచ్చిందంటే అది పొరపాటని అన్నారు. అటువంటి ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని –కోరారు. ప్రభుత్వం ఉద్యమకారుల పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఉద్యమకారులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉందని అన్నారు. భక్తరామదాసు రాముడి కోసం ఆనాడు తెగించాడని అన్నారు. రామదాసు వారసత్వంతో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు పోరాడినట్లు తెలిపారు. రామదాసు సాంప్రదాయం తోనే తెలంగాణ ప్రజలు నిలదీసి స్వరాష్ట్రం ను సాధించుకున్నట్లు తెలిపారు. అమరువీరులంతా చనిపోయే ముందు కుటుంబాలను గుర్తు చేసుకోలేదని... తెలంగాణ కోసం కొట్లాడి సాధించాలని కన్నీటి తో చెప్పిన మాటలు ఇప్పటికి కన్నీరు తెప్పిస్తున్నాయని అన్నారు. శరీరం కాలుతున్న జై తెలంగాణ నినాదాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల వలన కోట్లాడి సాధించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పై పోరాడినందుకు అనేక కేసులు మా పై పెట్టారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్ట్ లు డిజైన్ లు చేశారని అన్నారు. రాష్ట్రం అంతా ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎరువుల. సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రులను కలిసి సమస్యను వివరిస్తానని అన్నారు. ఈజీఎస్ పథకం ను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుబ్లేడు, వెంకటాయపాలెం మండలాలు చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు.

### చారిత్రక ప్రదేశంలో నడిచినట్లుగా ఉంది

స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరంలో నడుస్తుంటే చారిత్రక . ప్రదేశంలో నడిచినట్లు గా ఉందని కోదండరామ్ అన్నారు. స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు కాంస్య విగ్రహం కు నివాళులు అర్పించారు. స్థానిక పూజారి సౌమిత్రి రమేష్ ను రామదాసు చరిత్ర ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....చారిత్రిక ప్రదేశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. చెప్పలేనంత అనుభూతి కలుగుతుందన్నారు. ఈ ప్రదేశంలో బౌద్ధక్షేత్రం, రామదాసు మందిరం, శాసనాలు ఇతరత్రా ఉన్నందున్న మ్యూజియం ను ఏర్పాటు చేయాలని కోరారు. అంతే కాకుండా ఇంకా అభివృద్ధి చేయాలని సంబంధిత మంత్రులను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, పల్లె వినయ్కుమార్, కె.రవి, మాదాసు శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు, రవీందరానాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఐటిసికార్మిక సంఘాల నిరాహార దీక్ష



**బూర్గంపహాడ్ మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మద్దతు గా ఐ టి సి పి ఎస్ పి డి గేటు ముందు గురువారం అన్ని కార్మిక సంఘాలు కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమం ను ఐఎన్టీయూసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మారం వెంకటేశ్వర రెడ్డి, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్,సిఐటియు జిల్లా నాయకులు ఏజె రమేష్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసం హరించు కోవాలని వాటి వల్ల కార్మికులకు తీవ్ర నష్టం చేకూరు తుందని అన్నారు. తక్షణమే ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ దీక్షలో గుర్తింపు సంఘాల అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదు రామకోటిరెడ్డి, సెక్రటరీ జనరల్ ముక్కు జీవన్ రెడ్డి, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ నాయకులు యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**చర్ల,మహా:** దేశ సంపదను, కార్మికుల శ్రమను దోచుకోవడం కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కొత్త చట్టాలను తీసుకొచ్చిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ విమర్శించారు. గురువారం నాడు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు వందలాది మందితో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు,అనంతరం పాయం రాదాకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కార్పోరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందన్నారు,దేశ ప్రయోజనాల కాపాడలేని మోదీ ప్రభుత్వం పై కార్మికులు , రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు , కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు,సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయశీల,మండల కన్వీనర్ పాయం రాదాకుమారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల చంటి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కారం నరేష్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కళ్యాణ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**మణుగూరు, మహా:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, పాత 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మణుగూరు ఏరియాలోని వివిధ రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మికుల శ్రమను చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం పూర్వతరాల కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కోడ్‌లను తిప్పికొట్టే బాధ్యత కార్మిక వర్గంపైనే ఉందన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని, అవసరమైతే రైతాంగ పోరాట స్ఫూర్తితో రాజీలేని ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ఆర్ మధుసూదన్ రెడ్డి, వెలగపెల్లి జాన్, గడ్డం వెంకటేశ్వర్లు, జి శ్రీను, ఏ చంద్రం, పి భద్రం, దుగ్యాల సుధాకర్, మున్నా లక్ష్మీ కుమారి, జక్కుల రాజబాబు, నెల్లూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతు ప్రకటించి, కార్యక్రమంలో పాల్గొంది.





# నూతన మార్పులను రద్దు చెయ్యాలి

మహా,పినపాక: కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మెను పినపాక మండలంలో కార్మిక--కర్షక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. దేశవ్యాప్తంగా కార్మిక హక్కులు, రైతు సంక్షేమం, ప్రజా రంగ సంస్థల పరిరక్షణ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈ సమ్మె చేపట్టినట్లు సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పినపాక మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారీగా చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక చట్టాలలో చేసిన మార్పులను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు దుబ్బ గోవర్ధన్, సిఐటీయూ నాయకురాలు సోనా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు సామాన్య ప్రజలకు, ముఖ్యంగా కార్మికులు మరియు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, కార్మికులు, రైతులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా కొనసాగింది.

# లేబర్ కోడ్‌లను కేంద్రం ఉపసంహరించుకోవాలి



బూర్గంపహాడ్ మహా: పాత చట్టాలను రద్దు చేస్తూ కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా గురువారం ఐటిసి పిఎస్పీడీ గేటు ముందు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన దీక్షను ఆమె సందర్శించారు. దీక్షకు పూర్తిస్థాయి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు రైతులకు రైతు కూలీలకు సామాన్యులకు ఇబ్బంది కలిగే విధంగా చట్టాలను రూపొందించడం అదాని అంబానీ లాంటి వారికి లాభదాయకాన్ని కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని దుయ్యబట్టారు. సామాన్యుడికి మేలు చేయని చట్టాలు ఎందుకని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐ టి సి పి ఎస్ పి డి అన్ని యూనియన్ ల నాయకులు, టిఎన్టియుసి ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం



కారేపల్లి, మహా : సార్వత్రిక సమ్మె పురస్కరించుకోని వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం కారేపల్లిలో ర్యాలీ నిర్వహించారు. మండల కార్యాలయాల నుండి ర్యాలీ ప్రారంభమై బస్టాండ్ సెంటర్ వరకు చేరుకోని మానవహారం ఏర్పాటు చేశారు. కేంద్రప్రభుత్వ కార్మి, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను నిరసించారు. ఈకార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు కే.నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై.ప్రకాశ్, ఐక్య రైతుకూలీ సంఘం నాయకులు తేజానాయక్, పీవైఎల్ నాయకులు భూక్య శివ, బిల్డింగ్ వర్కర్స్‌యూనియన్ మండల అధ్యక్షులు కేలోత్ రవి, జీపీ వర్కర్స్‌యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్, మండల కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్.నాగమణి, హెల్త్‌వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ, మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే పాయం చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

పినపాక,మహా: పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగుంపు గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తరచూ విద్యుత్ అంతరాయాలు, లో-వోల్టేజ్ సమస్యలతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు కొత్తగుంపు గ్రామాన్ని టౌన్ ఫీడర్‌కు మార్చడంతో విద్యుత్ సరఫరా స్థిరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పోనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, ఏఎల్ఎం మురళి శ్రీకారం చుట్టగా, విద్యుత్ శాఖ అధికారులు సాంకేతిక మార్పులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీల్, జరుపుల రాము, విజయ క్రాంతి రిపోర్టర్ అత్తి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు పాటిబండ్ల సత్యనారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్‌రావు, గ్రామస్తులు కందుల జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మధురమైన గళం కరువైన ప్రోత్సాహం





నేలకొండపల్లి, మహా: మండల పరిధిలోని మంగాపురంతండాకు చెందిన తేజావత్ రాజు అక్షరం ముక్కరాని నిరక్షరా స్యుడు. అయినా ఆపార స్వరజ్ఞానం అతని ప్రాంతం, పచ్చని పంట పొలాల్లో పైరగాలీ ఊసులు వింటూ పల్లెటూరి జానపదాలను వల్లేవేస్తూ పరవశించి పోవడం అతని వ్యాసకం, పశువుల్ని కాస్తూ రాజు పాడే సినిమా పాటల్ని విన్న బాటసారులెవరైనా మంత్రముగ్దులై ఒక్క క్షణం నిలబడాల్సిందే. స్వరస్థానాలు తప్పకుండా శ్రీకృష్ణ రాయవారం నాటకంలోని చెల్లియో చెల్లకో, సత్యహ దిశ్చంద్ర నాటకంలోని వారణాసిని వర్ణించే పద్య లను అలపిస్తుంటే మైమ రిది... చప్పట్లు, దుప్ప ట్లుతో అతన్ని సన్మానించని చేతులంటూ ఉండవంటే అతిశయోక్తి కాదేమో. ప్రతిభ ఎప్పుడు ఒకచోట పడి ఉండేవస్తువుకాదు.ప్ర వహించడం... ప్రకాశిం చడం దాని స్వభావం, గురువులేకుండా తనగాన కళకు మెరుగులు దిద్దుకుని, రాష్ట్రంలో వందల వేదిక లపై తన గానామృతాన్ని పంచి విజ్ఞుల చేత అత్యంత ప్రతిభావంతుడైన గాయ కునిగా ప్రశంసలందుకో వదం నిదర్శనం. అతనిలో నిప్రతిభను గుర్తించి సభుల, సమావేశాల్లో పాటలు పాడటానికి ఆహ్వా నిస్తే. సుదూర ప్రాంతా లకు సైతం వెళ్లి తన గాన మాధుర్యంతో సభికుల మనసులు కొల్లగొట్టడంతో. రాజుది అందేవేసిన చెయ్యి, తను నిరుపేదకావడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే బప్పుడు ఖర్చుల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందంటాడు. కొందరు తన కష్టాన్ని, ఆర్థిక ఇబ్బందులను గమనించి ఆర్థిక కంగా అను చేస్తుంటారని ప్ర యమై మర్చిపో తారని వాపో 50 యాడు. తనకు ఎవరైనా ఆర్థి కుంటే గానం పైనే పూర్తి దృష్టినిలుపుతానని, కనుమరుగవుతున్న. సాంప్రదాయ కళలకు జీవంపోసి భావితరాలకు అందించడానికి కృషి చేస్తానన్నాడు. పోటీల్లో ఎన్నో బహుమతులు గెలుచుకున్న రాజుకు కళాభిమానులు ముందుకొచ్చి చేయూతనందిస్తే భవిష్యత్తులో మరిన్ని మంచి పాటలు పాడుతూ తన స్వర మాధుర్యంతో ప్రజలకు ప్రజలక కనువిందు చేస్తాడని ఆశిద్దాం.

# కౌంటింగ్‌కు రెడీ





**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిష్పాక్షికంగా ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో ఆబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి, ఓట్ల లెక్కింపు విధానం, అనుసరించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు. ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు.

ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని తాగునీరు పారిశుద్ధ్య సదుపాయాలు వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163–బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కేబుల్ ఆపరేటర్ లాలయ్య కుటుంబానికి పరామర్శ

**కారేపల్లి, మహా:** డిష్ కేబుల్ వైరు అమర్చుతూ లలితాపురంలో విద్యుద్ఘాతంతో మృతి చెందిన కేబుల్ ఆపరేటర్ జూపల్లి లాలయ్య కుటుంబాన్ని బీఆరఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు గురువారం పరామర్శించారు. లాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతుని భార్య, ఐదు పిల్లలను ఓదార్చారు.పరామర్శించిన వారిలో బీఆరఎస్ నాయకులు జూపల్లి రాము, రజక సంఘం నాయకులు జూపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

## రిపోర్టర్ సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తల్లాడ, మహా:** తల్లాడ మండల మనప్రగతి రిపోర్టర్ అద్దంకి సురేష్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ సంఘం తల్లాడ మండల కమిటీ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. సురేష్ కుటుంబానికి 20వేలు తక్షణ సాయంగా అందించారు. అదేవిధంగా చిన్న పిల్లలు ఉండటంతో వారు చదువుకునేందుకు ఉచితంగా చదువు అందిస్తామని హామీ ఇచ్చారు. ఐజయు మండల కమిటీ గౌరవ అధ్యక్షులు టీకే ప్రసన్నన్ యూనివర్సల్ విద్యాలయంలో ఇద్దరు చిన్నారులకు 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందించే విధంగా హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి బహుదూర్, దేవబత్తిని సీతారాములు, గౌరవ అధ్యక్షులు టీకే ప్రసన్నన్, దాసరి శ్రీనివాసరావు, మండల కమిటీ బాధ్యులు గొడ్ల బాబురావు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, గొడ్ల నరసింహారావు, గొల్లమండల ప్రేమ్ కుమార్, బోనాసి శ్రీనివాసరావు, కాంపాటి రవి, వేము విజయ్, రేగళ్ల శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు.






# గిఫ్టుల పంపిణీ వివాదం... రోడ్డెక్కిన మహిళలు

- ఎన్నికల ముందు కుక్కర్లు, డబ్బులు పంపిణీ చేశారన్న ఆరోపణ
- ఓటు వేయలేదంటూ గిఫ్ట్‌లు వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి
- నడిరోడ్డుపై కుక్కర్లు పడవేసి మహిళల నిరసన



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు చెబుతున్న వేళ, పదో వార్డులో మాత్రం అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఇచ్చిన గిఫ్ట్‌లను తిరిగి ఇవ్వాలంటూ కొందరు వ్యక్తులు ఒత్తిడి చేయడంతో కాలనీవాసులు ఆందోళనకు దిగారు. మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో ఎన్నికల సమయంలో ఇచ్చిన కుక్కర్లు, డబ్బులను వెనక్కి ఇవ్వాలంటూ తమను వేధిస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. ఈ ఘటనకు నిరసనగా కాలనీలోని మహిళలు నడిరోడ్డుపై కుక్కర్లు పడవేసి నిరసన వ్యక్తం చేశారు. గిఫ్ట్‌లు ఇచ్చిన వారే ఇప్పుడు వాటిని తిరిగి ఇవ్వాలంటూ ఒత్తిడి తెస్తుండటంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నామని మహిళలు తెలిపారు. కాలనీవాసుల వివరాల ప్రకారం, మున్సిపాలిటీ ఎన్నికలకు ముందు అర్ధరాత్రి సమయంలో కొంతమంది వ్యక్తులు ఇళ్లకు వచ్చి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ డబ్బులు, కుక్కర్లు అందజేశారు. ఆ సమయంలో ఎలాంటి వివాదం లేకపోవడంతో ఓటర్లు వాటిని స్వీకరించినట్లు తెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం రాత్రి నుంచి గిఫ్ట్‌లు ఇచ్చిన వ్యక్తులు మళ్లీ కాలనీలోకి వచ్చి, మా అభ్యర్థికి ఓటు వేయలేదని ఆరోపిస్తూ డబ్బులు, కుక్కర్లు వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని కాలనీవాసులు తెలిపారు. ఇంకా ఓట్ల లెక్కింపు కూడా జరగకముందే ఓటు వేయలేదని ఆరోపించడం అనుమానాలకు తావిస్తోందని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళలందరూ తమకు ఇచ్చిన కుక్కర్లను తీసుకొచ్చి, వాటిపై తమ పేర్లు రాసి నడిరోడ్డుపై పడవేసి నిరసన వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్త కార్మిక సమ్మె విజయవంతం

**సత్తుపల్లి, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెకు సత్తుపల్లి సింగరేణి ఏరియా కార్మికులు మద్దతు తెలిపారు. సింగరేణి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా తమ విధులను బహిష్కరించి నిరసన బాట పట్టారు. కార్మిక వ్యతిరేక నాలుగు నియమావళులను తొలగించి తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు గనులను సింగరేణి సంస్థకు అప్పగించి సంస్థ పురోగతికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఐక్య కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తీగల క్రాంతి కుమార్, బి.కోటేశ్వరరావు, సముద్రాల సుధాకర్, దండు ఆదినారాయణ మాట్లాడుతూ కార్మిక హక్కులను



పరిరక్షించే చట్టాలను లేబర్ కోడ్ లు గా మార్చి ఉద్యోగుల హక్కులు కాలరాస్తు పారిశ్రామిక ప్రగతిని దెబ్బతీయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, సింగరేణి సంస్థ అభివృద్ధికి కష్టించి పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత లేకుండా సమస్యల పరిష్కారంలో యూనియన్ల ప్రమేయం ఉండకూడదనే ఉద్దేశంతో సింగరేణి సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు అవలంబిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడితనంతో కార్మికులకులపై లేబర్ కోడ్ లను అమలుపరుస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుపై సింగరేణి కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సమావేశంలో ఆంజనేయులు, చంద్రశేఖర్, సంపత్, శరత్, ఐఎన్టీయూసీ నాయకులు రామారావు, నాగేశ్వరరావు,బాలాజీ, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు సూర్య ప్రకాష్, నరసింహారావు, భరణి,కిషోర్,ప్రసాద్, రఘువీర్,పి.పి రాజు, సంపత్, కార్తీక్ పలు యూనియన్ నాయకులు, కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.